పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

సంఘ ప్రారంభము

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2017 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

యేసు మరణించిన తరువాత ఆయన శిష్యులు భయముచేత దాగుకొన్నారు. కాని ఆయన తిరిగిలేచిన తరువాత పరమునకు చేర్చుకొనబడక మునుపు తన శిష్యులకు అగపడి తన్నుతాను సజీవునిగా కనబరచుకొన్నాడు.



ఆయన పరమునకు వెళ్లకమునుపు తన శిష్యులకు ఎల్లప్పుడు వారితో ఉండుటకు ఆదరణకర్తను పంపుదునని వారికి వాగ్దానము చేశాడు (యోహాను 15:26).



ఇప్పుడు వాగ్దానము నెరవేరే సమయము ఆసన్నమైనది. యేసు పరమునకు చేర్చుకొనబడిన కొన్ని దినములకు వారికి పరిశుద్ధాత్మ వాగ్దానము అనుగ్రహించబడినది.

ఇంచుమించు నూట ఇరువది మంది శిష్యులు ఒక యింటిలో ప్రార్థించుచుండగా వేగముగా వీచు బలమైన గాలివంటి ఒకధ్వనితో యిల్లంతయు నిండినది.

మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి వారిమీద వ్రాలాయి.

యేసు వాగ్దానము చేసిన ప్రకారము వారందరూ పరిశుద్ధాత్మ శక్తి చేత నింపబడ్డారు.

అప్పుడు వారు తాము ఎన్నడు ఎరుగని భాషలు మాట్లాడారు. యెరూషలేములోనున్న వేరే దేశములనుండి వచ్చిన వారందరూ తమ భాషలలో దేవుని కార్యములను యేసు శిష్యులు ...



... వివరించుచుండగా ఆశ్చర్యపోయారు. "అందరు విభ్రాంతినొంది యిదేమగునో అని ఒకనితో ఒకడు చెప్పుకొన్నారు." కొందరైతే– "వీరు క్రొత్త మద్యముతో నిండియున్నారని అపహాస్యము చేశారు."



అప్పుడు పేతురు లేచి వారితో– "మీరు ఊహించునట్లు వీరు మత్తులు కారు ... యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే....." అని వారికి ప్రకటించాడు.

దేవుడు వాగ్దానము చేసిన పరిశుద్ధాత్మను
పంపుటద్వారా ఆయన వారికి సహాయము చేసి
వారిని ఆశీర్వదిస్తాడని
వారికి గుర్తుచేశాడు.

"మీ పాపములనుండి తొలగిపోయి యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" అని పేతురు వారికి బోధించి హెచ్చరించాడు.



ఇంచుమించు మూడువేలమంది
వాక్యమునకు విధేయత చూపి
యేసుక్రీస్తు సంఘములో చేర్చబడ్డారు. అనుదినము
రక్షణపొందుచున్న
అనేకులు
సంఘములో
చేర్చబడ్డారు.



పరిశుద్ధాత్ముడు దేవుని ప్రజల జీవితాలలో గొప్ప శక్తిని తీసుకువచ్చాడు. ఒక దినమున పేతురు యోహానులు దేవాలయమునకు వెళ్లుచుండగా దేవాలయపు ద్వారము వద్ద పుట్టుకుంటివాడొకడు వారిని భిక్షమడిగాడు.



అప్పుడు పేతురు అతనిని చూచి-
"వెండి బంగారములు నాయొద్ద
లేవు గాని నాకు కలిగినదే
నీకిచ్చుచున్నాను; నజరేయుడైన
యేసు నామమున నడువమని"
చెప్పి వాని కుడిచెయ్యి పట్టుకొని
లేవనెత్తాడు. వాడు దిగ్గున
లేచి నడుచుచు గంతులు
వేయుచు వారితోకూడా
దేవాలయములోనికి వెళ్లి
దేవుని స్తుతించాడు.

అనేకమంది ప్రజలు గూమిగూడి జరిగిన అద్భుతమును చూచి విస్మయమునొందారు.



దేవుని శక్తిచేతనే వీడు బాగయ్యాడు అని వారికి ఉత్తరమిచ్చాడు. దేవాలయపు అధికారులు కోపముతో పేతురు యోహానును పట్టుకొని చెరసాలలో ఉంచారు. ఆ దినమున ఇంచుమించు అయిదువేల మంది యేసు ప్రభువును విశ్వసించారు.



మరుసటి దినమున పేతురు యోహానులు
దేవాలయపు అధికారులముందు నిలువబడినప్పుడు
వారు-"మీరు ఏ బలముచేత ఏ నామమును బట్టి
దీనిని చేసితిరని" అడుగగా, పేతురు
పరిశుద్ధాత్మతో ...



... నిండినవాడై గొప్ప ధైర్యముతో "....మీరు సిలువ వేసినట్టియు, మృతులలోనుండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసుక్రీస్తు నామముననే వీడు స్వస్థతపొంది మీ యెదుట నిలుచున్నాడని" వారితో చెప్పాడు.



పేతురు ఏమాత్రము భయపడక "....ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" అని ప్రకటించాడు.

పరిశుద్ధాత్మ శక్తి
చేత నింపబడక
ముందు
యేసును గూర్చి
మాటలాడుటకు
పేతురు
భయపడ్డాడు,
కాని యిప్పుడు
అతనిని ఎవరు
కూడా భయపెట్టలేరు.

అందుకు
పేతురు
యోహానులు
వారిని చూచి-
"దేవుని మాట
వినుటకంటె మీ
మాట వినుట
న్యాయమా?
మీరే చెప్పుడి;
మేము ...

... కన్నవాటిని విన్నవాటిని చెప్పకయుండలేమని వారికి ఉత్తరమిచ్చారు."

వారు పేతురు, యోహానును బెదిరించి విడిచిపెట్టారు. వారు గొప్ప ధైర్యముతో జరిగినవాటిని సంఘమునకు తెలియజేసారు.

వారందరూ
కూడి
ప్రార్థించుచుండగా
వారు
పరిశుద్ధాత్మ
శక్తితో
నింపబడ్డారు.
అనుదినము
సంఘము ప్రబలమై
విస్తరించింది.

సంఘ ప్రారంభము

ఈ కథను మనము బైబిలులో

అపొస్తలుల కార్యములు 1-4 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే
వెలుగుకలుగును" కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్ను చెప్పుము: ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదెదను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయము చేయుము.ఎల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకునఎ మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16